


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

05 గురువారం నవంబర్ 2026 పేజీలు: 3

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కేటీఆర్‌తో భేటీ



దేవరకొండ, నవంబర్ 4: సత్యనిష్ఠ: ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డితో కలిసి కేటీఆర్ ను కలిసి ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పార్టీని బలంగా, పటిష్టంగా తయారు చేసేందుకు రవీంద్ర కుమార్‌కు కేటీఆర్ పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.

మాలధారులకు ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం

ప్రారంభం నవంబర్ 11 నుంచి బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో



మిర్యాలగూడ, నవంబర్ 4: సత్యనిష్ఠ ప్రతినిధి: పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని నవంబర్ 11వ తేదీ (బుధవారం) నుంచి బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివమాలలు ధరించి దీక్షలో ఉన్న భక్తులకు ప్రతిరోజూ ఉచితంగా అన్నప్రసాదం అందించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూసీ గోదాంలో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు



కోదాడ, నవంబర్ 4: సత్యనిష్ఠ ప్రతినిధి: బాలాజీ నగర్ ఎస్‌డబ్ల్యూసీ గోదాంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ తనిఖీ చేశారు. బియ్యం నిల్వ, నాణ్యతలో నిర్లక్ష్యం చేయొద్దని, సన్న బియ్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేయాలని, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిని పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరు బఫర్ గోదాంల హమాలీలందరికీ లేబర్ కార్డులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్ రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి



- **లక్ష్మీపురంలో రైతులకు అవగాహన కార్యక్రమం..**
- **ఎం రుషేంద్రమణి (యం ఏ ఓ)....**

సత్యనిష్ఠ,మిర్యాలగూడ, నవంబర్ 4:మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో ఈరోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంట ల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం మరియు భూగర్భ జలాల కొరతను దృష్టిలో ఉంచుకొని యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగు చేపట్టకుండా, పెసర్లు, మినుములు, నువ్వులు, ఆముదాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నీటి వనరులను సంరక్షించడంతో పాటు తక్కువ నీటితో సాగు చేసుకునే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ పంటల సాగు చేపట్టాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం. రుషేంద్రమణి మండల వ్యవసాయ అధికారి, రూపావతి పార్వతి వ్యవసాయ విస్తరణ అధికారి,అవుల హనుమంత రెడ్డి,అవుల దేవేందర్ రెడ్డి, అవుల మల్లారెడ్డి సర్పంచ్, మట్టపల్లి సైదులు ఉప సర్పంచ్, అవుల బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సత్యనిష్ఠ, నవంబర్ 4 : మండలం లోని జాలుబాయి తండా గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి నూతన భవన నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, గ్రామపంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం



హైదరాబాద్ (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్): హైదరాబాదులోని బిహెచ్ఈఎల్‌లోని హోటల్ శుభంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విరహత అలీ అధ్యక్షత వహించగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి రామనారాయణ, యూనియన్ జాతీయ నాయకులు కుంజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోలా నాగేశ్వరరావు,బంటు కృష్ణ పాల్గొన్నారు. 6 గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు అంశాలపై చర్చ జరిగింది పోరాటాలకు కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు అక్రిడేషన్ కార్డుల మంజూరి విషయాల్లో సమావేశం సంతృప్తిని వ్యక్తం చేసింది కార్యదర్శి నివేదికపై సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ హర్షం వ్యక్తం చేసింది.

నీటి నిల్వ పనులకు ప్రజలు అధిక ప్రాధాన్యతనివ్వాలి

సర్పంచ్ దున్నా శ్రీనివాస్



కోదాడ – నవంబర్ 4 (సత్యనిష్ఠ) ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులు, ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండల కేంద్రంలో జల సంరక్షణ కుంట పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ పనులు జల సంరక్షణ కుంటలు, పంట కుంటలు, నీటి కుంటలు, బోర్ వెల్ రీఛార్జి, ఇంకుడు గుంతలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు జలీల్, వెంకన్న, శ్రీలేఖ, లింగయ్య, లక్ష్మి సుజాత, కళ్యాణి, మాధవి, రజిని, విజయమ్మ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు..!!

- **తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్ మృతి..**

మిర్యాలగూడ, సత్యనిష్ఠ, నవంబర్ 4: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారుడు, జనగామ జిల్లా బచ్చనపేట మండలం కొన్నే గ్రామానికి పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్ అప్పుల బాధతో మృతి చెందడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బుధవారం కొవ్వతులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించకపోవడంతో ఉద్యమకారులుతో ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని



అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను వెంటనే గుర్తించి ఉద్యమకారులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రత్యేక గుర్తింపు కార్డులు,పెన్షన్ అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దశరథ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్,తెలంగాణ ఉద్యమకారుడు డైమండ్ చిన్న, బీసీ జేఏసీ కోకన్వీనర్ దాశరాజు జయరాజు, సోమాజికవేత్త తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మహిమూద్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు,చీదళ్ళ సత్యనారాయణ,వేముల లింగయ్య , తడకమళ్ళ విజయ్ కుమార్,వెంపటి బాల సైదయ్య, మాన్య నాయక్, వరగాని కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్, సైబర్ నేరాలు, మహిళల భద్రతా పై అవగాహన

కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్

కోదాడ – నవంబర్ 4 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి సూచనల మేరకు, కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ నయానగర్ లో గల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక దైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను



సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తి గత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తి గత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 112 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట నారాయణ, హెడ్ కానిస్టేబుల్ రామయ్యా, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, మహిళా కానిస్టేబుల్ సౌజన్య, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇస్లావత్ ధంజా నాయక్ మృతి బాధాకరం :మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

చింతపల్లి, నవంబర్ 4: సత్యనిష్ఠ ప్రతినిధి: చింతపల్లి మండలం ప్రశాంతపురి తండాకు చెందిన ధంజా నాయక్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ బాధ వ్యక్తం చేశారు. బుధవారం ధంజా నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధంజా నాయక్ మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, తండా ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని



కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర కుమార్ వెంట భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, రామావత్ కొండలు, నిరంజన్ గౌడ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకి గౌరవ వేతనం నెలకి 18000 రూపాయలు ఇవ్వాలి

- **బెల్లంకొండ సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**



కోదాడ – నవంబర్ 4 (సత్యనిష్ఠ) ఫీల్డ్ అసిస్టెంట్ లకి గౌరవ వేతనం నెలకి 18000 రూపాయలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీకు నుండి 18 తారీకు వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత కిసాన్ మహాసభ లను జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లను కలిసి వారి సమస్యలను తెలుసు కున్న రైతు సంఘం, ప్రజాసంఘాల బృందం ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 47 79 జీవోని రద్దు పరిచి ఫీల్డ్ అసిస్టెంట్ లకి న్యాయం చేయాలని, గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా సేవలు అందిస్తూ ఉన్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రచారంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం సీనియర్ నాయకులు వీరాంజనేయులు, ఎస్కే లతీఫ్ బాబు, సుధాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు పద్మ, కొరట్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్, సీతారాం రెడ్డి, ఎస్.కె మాసంబి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్ ఆకుపాములలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ఆకుపాముల, నవంబర్ 4: సత్యనిష్ఠ ప్రతినిధి: ఆకుపాముల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంకుడు గుంతలు, టాయిలెట్లు, వంటగది, మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి చదువు, పరీక్షల సన్నద్ధతపై ఆరా తీశారు. బోధనా పద్ధతులు, లెసన్ ప్లాన్లు, టీచింగ్ డైరీలను తనిఖీ చేయాలని సూచించారు. స్టాఫ్ రూమ్ స్లాబ్ దెబ్బతిన్న విషయాన్ని ఉపాధ్యాయులు దృష్టికి తెచ్చారు. మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.

18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్వీపర్ల వేతనాలువెంటనే విడుదల చేయాలి: కల్లూరి మల్లేశం




భువనగిరి, నవంబర్ 4: సత్యనిష్ఠ ప్రతినిధి: ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల్లో 30 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ స్వీపర్ల 18 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం నిరసన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. జీవో ఎంఎస్ నం.06 ప్రకారం కనీస వేతనం, ఐడీ కార్డులు, ఈపీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా కల్పించి, కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. లేకుంటే జిల్లావ్యాప్తంగా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ, నాయకులు తేజ, లక్ష్మీ, మాధవి, రేణుక, మల్లేష్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం మహాసభలు జయప్రదం చేయండి



కోదాడ, నవంబర్ 4: సత్యనిష్ఠ ప్రతినిధి: నల్గొండ జిల్లాలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే ఏఐకేఎస్ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కోదాడలో జెండా ఆవిష్కరించారు. నవంబర్ 15న లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని, రైతులు, కార్మికులు, ప్రజలు, మహిళలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు, రామారావు, నాగేశ్వరరావు, రాముడు, వీరయ్య, అంజి, శ్రీనివాస్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నీటి కొరత పేరుతో సెలవులు ప్రకటిస్తే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరమే!



నల్గొండ, నవంబర్ 5: సత్యనిష్ఠ ప్రతినిధి: లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ కనీసం తాగునీరు కూడా కల్పించలేక కాంట్రాక్ట్ విద్యా సంస్థలు సెలవులు ప్రకటించడం ఆందోళనకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. సెలవుల కాలానికి సంబంధించిన ఫీజులను విద్యార్థులకు తిరిగి చెల్లించాలని, నీటి కొరతపై సమగ్ర విచారణ జరిపి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.